మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

సోమవారం 24 ఫిబ్రవరి 2025 పేజీలు 8

## గూరకొండలో అక్రమ ఇసుక డంపులు సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** గూరకొండ గ్రామ సమీపంలోని వాగు నుంచి అక్రమంగా తరలించి నిల్వ ఉంచిన ఇసుక డంపులను రెవెన్యూ అధికారులు ఆదివారం సీజ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే దేవరకద్ర మండలం, గూరకొండ గ్రామంలో ప్రతి ఇంటి దగ్గర ఇసుక నిల్వలు ఉన్నట్లు రెవిన్యూ అధికారులకు సమాచారం అందింది.

మిగతా 2లో

### ఎస్ఎల్‌బిసి సొరంగాల్లో చిక్కుకున్న 8 మంది సిబ్బంది కోసం

# కొనసాగుతున్న సహాయక చర్యలు

- సొరగల్లో సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రులు.
- 12వ కిలోమీటర్ తర్వాత సహక చర్యలకు ఆటంకం కలిగిస్తున్న బురద.
- బుడద నీటితో ముందుకు వెళ్లలేకపోతున్న ఎన్‌డిఆర్ఎఫ్‌టీం.
- మూడు హెలికాప్టర్లలో ఆర్మీ డిఫెన్స్ టీమ్ రాక

**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమల పంట పరిధిలో గల ఎస్ఎల్బీసీ టన్నాల్ లో 14వ కిలోమీటర్ వద్ద పనులు చేస్తుండగా 8 మంది సిబ్బంది టర్నల్ బోల్ట్ చూడడంతో బురద మట్టిలో కూరుక పోయారు మొత్తం 50 మందిలో 42 మంది సురక్షితంగా బయటపడ్డారు అందులో 8 మంది కోసం సహాయక బృందాలు ఎన్డిఆర్ఎఫ్ టీం సింగరేణి బృందం సహాయ చర్యలు బురద నీరు విపరీతంగా ఉండటంతో సహక చర్యలకు ఆటంకం కలుగుతుందని

2లో











## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్షలు

- 5047 మంది విద్యార్థులకు గాను..4904 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు
- 143 మంది విద్యార్థులు గైరాజర్
- పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో గురుకుల పాఠశాలల్లో ప్రవేశం కొరకు 5వ తరగతి విద్యార్థులకు ఆదివారం ప్రవేశ పోటీ పరీక్షలు






నిర్వహించారు. వనపర్తి జిల్లాలో మొత్తం 5047 విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా (9) పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఈ రోజు జరిగిన పరీక్షకు 4904 మంది విద్యార్థులు

మిగతా 2లో

## వహిదా నూర్ మజీద్, ఉర్దూ, అరబిక విద్య, మదరసాను ప్రారంభించిన ఎమ్మెల్యే

**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని 2వ వార్డ్ లో నూతన వహిదా నూర్ మజీద్ ఉర్దూ, అరబిక విద్య, మదరసా, ప్రార్థన బిల్లింగ్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగినది. ఎమ్మెల్యే కి వార్డ్ మైనార్టీ మత పెద్దలు, సోదరులు, శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘువర్ధన్ రెడ్డి చంద్రశేఖర్ మహబూబ్, నవీన్ రెడ్డి, మైనార్టీ మత పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## దాతను సన్మానించిన గ్రామస్తులు



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల పరిధిలోని నాగల్ కడ్మూర్ (?) గ్రామంలో వెలిసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి సొంత ఖర్చులతో రంగులు వేయించిన సీనియర్ జర్నలిస్టు విజయ్ కుమార్ కు ఆదివారం గ్రామ పెద్దలు ఆలయ ఆవరణలో ఘనంగా సన్మానించారు. శివమాల ధరించిన శివ స్వాములకు ఇటీవల బిక్ష (అన్నదానం) కార్యక్రమం విజయ్ కుమార్ చేయించారు. ఆలయ అభివృద్ధికి తన వంతుగా అభివృద్ధి చేస్తామని ప్రకటించడం ద్వారా గ్రామస్తులు ఆయనకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దివాంజి చంద్రమోహన్రావు, సీనియర్ అడ్వకేట్ డి. అశోక్ రావు, చిన్న ఆంజనేయులు, దేవరాజ్, భరత్ భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని బంగారమ్మ గడ్డ కాలనీకి చెందిన నల్లవోతుల బాలమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు అందజేశారు ఈ కార్యక్రమంలో గుండాది రాజేష్ గౌడ్ యాప చెట్టు ఓంకార్ నల్లవోతుల బాలకిష్టి మాదారు జానకిరామ్ రాము తదితరులు ఉన్నారు

## అక్రమ ఇసుక డంపులు సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు

(మొదటి పేజీ తరువాయి)



ఈ మేరకు రెవిన్యూ సిబ్బంది తనిఖీలు చేయగా సుమారు 25 ట్రాక్టర్ల ఇసుక నిల్వలను గుర్తించినట్లు ఆర్ఐ తెలిపారు. ఇసుక నిల్వలను సీజ్ చేసి, నివేదికను రెవిన్యూ అధికారులకు అప్పగించినట్లు తాహసిల్దార్ కృష్ణయ్య, ఆర్ఐ శరత్ పేర్కొన్నారు.

## కొనసాగుతున్న సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)



సహాయక సిబ్బంది అధికారులకు తెలుపుతున్నారు. రాష్ట్ర మంత్రులు. జిల్లా అధికారులు యంత్రాంగం సొరంగంలోకి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆదివారం సాయంత్ర మైనా సహా కేసరిలకు ఆటంకం కలగడంతో ఎనిమిది మంది బ్రతికి ఉండడం పై పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం కు మూడు హెలికాప్టర్లలో ఆర్మీ టీం ప్రత్యేక బృందాలు రానున్నట్లు అధికారులు చెబుతున్నారు. సొరంగంలో చిక్కుకున్న ఎనిమిది మంది సిబ్బందిని కాపాడుకున్నందుకు రాష్ట్ర ప్రభుత్వం విపత్తు బృందాన్ని పంపే సహాయ చర్యలు చేపట్టిన ఫలితం కనిపించలేదని అధికారులు వెల్లడిస్తున్నారు. ఎనిమిది మందిని సిబ్బందిని కాపాడేందుకు నూతన టెక్నాలజీతో అనుభవం ఉన్న రెస్క్ టీం తీవ్ర ప్రయత్నాలకు కొనసాగిస్తున్నారు. పైన 12వ కిలోమీటర్ల తర్వాత తీవ్రమైన బురద నీరు సహాయ చర్యలకు ఆటంకం కలిగించడంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడుతుందని అధికారులు వెల్లడిస్తున్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు

(మొదటి పేజీ తరువాయి)

పరీక్షకు హాజరు అవ్వగా 143 మంది గైర్హాజరు అయ్యారు. 97.17 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. జిల్లా కలెక్టర్ మద్రికుంట లోని గిరిజన గురుకుల పాఠశాల, బాగవరం తాండా వద్ద అనుస్ జూనియర్ కళాశాల ను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు.

# విద్యార్థుల ప్రతిభను వెలికితీసే క్విజ్ పోటీలు

### : ధరూర్ మండల విద్యా అధికారి రవీంద్ర బాబు



**ధరూర్ మేజర్న్యూస్:** మండల పరిధిలోని జాంపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు క్విజ్ పోటీలు ఎంతగానో దోహదపడతాయని ధరూర్ మండల విద్యా అధికారి రవీంద్ర బాబు పేర్కొన్నారు.విద్యార్థుల మేథస్సును గుర్తించేందుకు ధరూర్ మండల పరిధిలో ప్రతిభ ఉత్సవాలు నిర్వహించిన క్విజ్ పోటీలలో జాంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రాఘవేంద్ర,మంజుల శిరీష, కార్తీక్ రెండవ బహుమతి,ప్రతిభా ఉత్సవాలలో స్కిట్ పోటీలో కార్తీక్, రాఘవేంద్ర, మంజుల, శిరీష రెండవ బహుమతులు మరియు స్టోరీ రీడింగ్ రైటింగ్ లో రెండవ బహుమతి సాధించిన స్తుండెంట్ రాఘవేంద్ర ఎంఈఓ రవీంద్ర బాబు,స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం విజయ శివ,జాంపల్లి ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ పరుమాల రేవతి,సిపిఎస్ పాఠశాల హెడ్మాస్టర్ యోగిందర్ లతో కలిసి బహుమతులు అందజేసినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్విజ్ పోటీల ద్వారా విద్యార్థులకు సమయ పాలనపై సరైన స్పష్టత వస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# వాహనదారులు రోడ్డు నిబంధనలు ఉల్లంగించొద్దు

### - చారకొండ ఎస్సై శంషుద్దీన్



**చారకొండ ,:** వాహనదారులు రోడ్డు నిబంధనలు పాటించాలని , నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని చారకొండ ఎస్సై శంషుద్దీన్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహనదారులకు రోడ్డు నిబంధనలపై కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా ఆర్సి, లైసెన్స్ ,ఇన్సూరెన్స్ వాహనాలకు సంబంధించిన పలు పత్రాలను వెంట ఉండాలన్నారు. మైనర్లకు వారి తల్లిదండ్రులు వాహనాలను ఇవ్వకూడదన్నారు. నెంబర్ ప్లేట్లు సక్రమంగా లేని 12 ద్విచక్ర వాహనాలపై చలానాలు వేసినట్లు ఎస్సై చెప్పారు. ఆటోలో పరిమితిని మించి ప్రయాణికులను తరలించొద్దని అన్నారు. తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లును పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**రేవల్లి మేజర్ న్యూస్ :** చెన్నారం గ్రామంలో ఈ నెల 11వ తేదీన రాత్రి సమయంలో బంకల జ్యోతి కుటుంబం నివసించే ఇల్లు అకస్మాత్తుగా విద్యుత్ షాట్ సర్క్యూట్ అయి మొత్తం ఇల్లు దగ్ధం అయి ఇంట్లో ఉన్న మొత్తం సామాను దగ్ధం అయి ఆస్తి నష్టం కావడం జరుగుతుంది. ఈ విషయం తెలిసిన మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదివారం ఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి, జ్యోతి కుటుంబ సభ్యులకి ఆర్థిక సహాయం గా 10,000/- రూపాయలు విరాళం ఇచ్చి బాధితులకు ధైర్యం కలిగించి, విద్యుత్ అధికారులతో కూడా మాట్లాడి పరిహారం వచ్చేవిదాంగా ప్రయత్నం చేస్తానని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో చెన్నారం మాజీ ఎంపిటిసి రాజురెడ్డి, మాజీ సర్పంచ్ రమేష్ యాదవ్, మండల ముదిరాజ్ సంఘం నాయకులు బుచ్చిదాస్, మండల మైనార్టీ సంఘం నాయకులు మహమ్మద్, సత్తార్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు భీంపావు ఈశ్వరయ్య, బంకల పెద్ద రాముడు, బంకల బత్కయ్య, ఇసుక రాములు, తుమ్మలి నాగభూషి, డ్రైవర్ వెంకటయ్య, తదితరులు నాయకులు పాల్గొన్నారు

# రాజ్ కుమార్ రెడ్డిని కలిసిన అన్నాసాగర్ గ్రామ యువకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** మండలం పరిధిలోని అన్నాసాగర్ గ్రామనికి చెందిన యువకులు ఆదివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రం లో భిష్మరాజ్ ఫౌండేషన్ చైర్మెన్ రాజ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది రోజు అన్నాసాగర్ గ్రామంలో జరగబోయే శ్రీశ్రీశ్రీపోతురాజు స్వామి ఉత్సవాలకు ఆహ్వానం తెలుపడం జరిగింది. అలాగే దేవాలయ నిర్మాణం లో తమవంతు సహయ సహకారాలు అందించాలని కోరడంతో అందుకు రాజ్ కుమార్ రెడ్డి స్పందిస్తూ గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఉగాది ఉత్సవాలకు వచ్చి తప్పక దేవుడి ఆశీర్వాదం తీసుకుంటానని చెప్పడం జరిగింది. తనవంతు సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్, నరసింహులు గౌడ్, గోవింద్ గౌడ్, సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అనిల్ , తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ అంతరాయం

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల పరిధిలోని లోకుర్తి 33/11 కే.వి. ఉప విద్యుత్ కేంద్రం పరిధిలో ఉన్న కానుకుర్తి 11. కే.వి. ఫీడర్ మరమ్మత్తు కారణంగా సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ అనిల్ కుమార్ తెలిపారు. కావున ఈ యొక్క విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో ఉన్న లోకుర్తి, అశన్ పల్లి , చాకల్ వాని పల్లి , ఎల్సాన్పల్లి పిడెంపల్లి , కందెన్ పల్లి , గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు. కావున వ్యవసాయ రంగానికి సంబంధించిన వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## నేడు ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** నేడు దేవరకద్ర మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దేవరకద్ర. స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. దేవరకద్ర మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే ప్రజావని కార్యక్రమంలో ఫిర్యాదు చేసుకోవచ్చని అట్టి సమస్యలను మండల అధికారులు పరిశీలించి వెంటనే పరిష్కరించే విధంగా చొరవ తీసుకుంటామని వారు తెలియజేశారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన ముస్లిం జేపిసి



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనలో ముస్లిం మైనార్టీలకు బీసీలలో చేర్చే వద్దని కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు చేయడం సరి అయింది కాదని ముస్లిం మైనార్టీ జేఏసీ అమరచింత పట్టణ అధ్యక్షుడు అయుబ్ ఖాన్ ఖండించారు. ఆదివారం అమరచింత లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016లో జస్టిస్ సచార్, జస్టిస్ రంగనాథ మిశ్రా కమిషన్ సిఫార్సుల మేరకు అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించిందని అన్నారు. సిఫార్సుల మేరకు ముస్లింలలో విద్యా, ఆర్థిక, ఉద్యోగ, సామాజిక రాజకీయ రంగాలలో ముస్లింలను అభివృద్ధి చేయుటకు కృషి జరిగిందని ఆయన అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుల గణనలో ముస్లిం మైనార్టీలకు బీసీలలో చేర్చవద్దని, ముస్లింలను బీసీల్లో చేరిస్తే పార్లమెంట్ బిల్లును అడ్డుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడిన తీరు బాగాలేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం జేఏసీ నాయకులు తౌఫిక్, నబి,పాషా, దస్తగీర్, నిస్సార్, ఫయాజ్, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రంలోని ఆదివారం నాడు గురుకుల. ప్రవేశ పరీక్ష సందర్భంగా 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు. గురుకుల ప్రవేశ పరీక్ష రాశారని.రాసిన వారిలో స్థానిక ఎస్సీ గురు కుల పాఠశాల దేవరకద్ర కు సంబంధించి. 395 మంది విద్యార్థులకు .గను.387 మంది విద్యార్థులు హాజరయ్యా రని. స్థానిక ఎస్సీ గురుకుల. పాఠశాల ప్రిన్సిపల్ డి శ్రీనివా సులు తెలియజేశారు. అదేవిధంగా బీసీ. గురుకుల పాం శాల. సెంటర్లో .238 మంది విద్యార్థులకు.గను .236 మంది విద్యార్థులు హాజీ రాయారాని.ప్రిన్సిపల్ వెంకటేశం.తెలియజేశారు.. గురుకుల పాఠశాలలో ఈరోజు రాసిన పరీక్షలకు సంబంధించి విద్యార్థులకు ఎవరికి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా స్థానిక డాక్టర్ శరత్చంద్ర వారి ఆధ్వర్యంలో. ఆశ వర్కర్లను ఏఎన్ఎం లను. వైద్య సిబ్బందిని ఏర్పాటు. చేశామని వైద్యాధికారులు తెలిపారు.

## శ్రీనివాస్ చారిని పరామర్శించిన మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలపరిధిలోని ర్యాలంపాడు గ్రామానికి చెందిన కంసలి శ్రీనివాస్ చారి గత రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయాలైన శ్రీనివాస్ ని ధరూర్ మండల వైసిపి సుదర్శన్ రెడ్డి ఆరోగ్య విషయాలు తెలుసుకుని పరామర్శించారు

# ఉద్దేశ్యపూర్వకంగా ప్రహరీ గోడ కూల్చివేత

### - రాజకీయ కక్ష్య సాధింపులకు పాల్పడడం సరికాదు - బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య







**లింగాల, మేజర్ న్యూస్:** రాజకీయ నేపథ్యం ఉన్న మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకట్ రెడ్డి ఆయన కుమారుడు సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి పరువు తీయాలని ఉద్దేశ్య పూర్వకంగా రాత్రి వేళలో అధికార పార్టీ నాయకుల ఒత్తిడి మేరకే పోలీస్ బందోబస్తు మధ్య అధికారులు ప్రహరీ గోడను కూల్చివేశారని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య ఆరోపించారు. అంబటిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి కి చెందిన ప్రహరీ గోడ కూల్చివేతకు ఖండిస్తూ బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదివారం లింగాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 50 ఏళ్ల క్రితం 20 గుంటల భూమిని కొనుగోలు చేయగా అందులో 14 గుంటల భూమిలో వ్యవసాయ అవసరాలకు వాడుకుంటున్నట్లు తెలిపారు. గతంలో సర్వే నిర్వహించగా శాయిన్ పేట రోడ్డుకు అవతలి వైపు వరకే ప్రభుత్వ భూమి ఉందని తెలిసిందన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి మేరకు ఈనెల 18న జిల్లా సర్వే అధికారులు సర్వే నిర్వహించి సుమారు 6, 7 గంటల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని తేల్చగా సర్వే రిపోర్ట్ ను ఇస్తే రీ సర్వే జరిపించడానికి సమయం ఇవ్వాలని అధికారులకు కోరినట్లు వెల్లడించారు. ఈనెల 20న ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండానే పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు పొక్లైన్ లతో ప్రహరీ గోడను కూల్చడానికి వచ్చారన్నారు. ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతకు పాల్పడడం అన్యాయమని సమయం ఇస్తే తామే ప్రహరీ గోడను తొలగిస్తామని చెప్పడంతో అధికారులు వెనుతిరిగారని గుర్తుచేశారు.ఎటువంటి నోటీసులు ఇవ్వకుండనే 22వ తేదీ తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో పోలీస్ బందోబస్తు మధ్య రెవెన్యూ అధికారులు ప్రహార గోడను కూల్చివేత పనులు చేపట్టి ప్రొక్లైన్లతో నెలమట్టం చేశారని వాపోయారు.తమ వాదనను అధికారులు వినిపించుకోరలేదని అన్నారు. తన కుటుంబ రాజకీయ ఎదుగుదలను సహించలేక ప్రజలలో తమ ప్రభల్యాన్ని తగ్గించడానికే ఈ దాడులు జరిగాయని ఆరోపించారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన సాగుతుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలుపరిచి ప్రజలలో కాంగ్రెస్ పార్టీ బలాన్ని పెంచుకోవాలన్నారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేటి తిరుపతయ్య మాట్లాడుతూ అధికార బలం, అంగ బలం, పోలీస్ బలగాలతో బిఆర్ఎస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అణిచివేయాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుండడం అప్రజాస్వామికమని విమర్శించారు. నిబంధనలను పాటించకుండా రాత్రి వేళలో ప్రజలను భయభ్రాంతులను గురి చేస్తూ ప్రహరీ గోడను తామే తొలగిస్తామని ఎంత చెప్పిన వినిపించుకోకుండా కావాలనే గోడను కూల్చారన్నారు. బిఆర్ఎస్ నాయకులపై రాజకీయపరమైన కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడడం భావ్యం కాదని అన్నారు. కార్యకర్తలు అధైర్య పడవద్దని బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ప్రతిపక్ష నేతలు, కార్యకర్తలు ప్రజాస్వామ్యం బద్ధంగా ప్రజా సమస్యలపై నిరసన తెలపడం ప్రజాస్వామ్యం కల్పించిన హక్కుని అందులో భాగంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. అధికారం ఎవరికి శాశ్వతం కాదని చట్ట ప్రకారంగా నిబంధనలను లోబడి అధికారులు ఎవరి ఒత్తిడిలకు లోను కాకుండా తమ విధులు నిర్వహించాలని కోరారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని బిఆర్ఎస్ నాయకుల పై దాడులు, అక్రమ కేసులు బనాయిస్తే ప్రజాస్వామ్యబద్ధంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మండల బిజెపి నాయకులు తిరుపతి రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సైక్లింగ్ క్రీడాకారులను అభినందించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి .మల్లారెడ్డి ,బి. విజయ కాంతారావు ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం ఆధ్వర్యంలో ఈనెల 9న నారాయణపేట జిల్లా స్థాయి మౌంటెన్ సైక్లింగ్ పోటీలు వడ్వాట్ మట్టి రోడ్డులో బాలబాలికలకు నిర్వహించిన 10 కిలోమీటర్లు పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆదివారం శ్రీ సత్యసాయి మందిరంలో జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పి ఈ టి, బి. గోపాలం మెడల్స్ అందజేసి, రాష్ట్రస్థాయి సైక్లింగ్ మౌంటెన్ పోటీలకు ఎంపికైన వారిని అభినందించారు. రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలకు ఎంపికైన బాల బాలికలు మార్చి 7 నుండి 9 వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆక్సిజన్ పార్క్ మట్టి రోడ్డులో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి మౌంటెన్ సైకిలింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి బి. గోపాలం మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, నారాయణపేట జిల్లా నుండి మాత్రమే ప్రతి సంవత్సరము సైక్లింగ్ పోటీలలో రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో బాల బాలికలు పాల్గొనుటకు స్వంత ఖర్చులతో పంపిస్తున్నానని ఆయన సంతోషాన్ని వ్యక్తపరిచారు .సైకిల్ తొక్కడం మూలంగా సంపూర్ణ ఆరోగ్యము, శారీరకద్రుడత్వము, జ్ఞాపకశక్తి పెరుగుతుందని, మానసిక ఉల్లాసము కలుగుతాయని, తల్లిదండ్రులు చదువుతోపాటు తమ పిల్లలు క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు రమేష్ కుమార్, మీనా కుమారి, గాయత్రి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## శ్రామిక ప్రజల ప్రతిపాదనలు లేని కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించాలి

### - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి




**పాలమూరు మేజర్ న్యూస్:** శ్రామిక ప్రజల ఆదాయాలు పెంచేందుకు ప్రతిపాదనలు లేని కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలంతా వ్యతిరేకించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పీ .జయలక్ష్మి అన్నారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సెమినార్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల కనీస వేతనాల పెంపుదలకు బడ్జెట్లో ప్రతిపాదనలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు నష్టం చేసే సరళీకరణ విధానాలను వేగవంతం చేసేందుకు లేబర్‌కోడ్లు తీసుకువచ్చిందని విమర్శించారు. క్షేత్రస్థాయి సేవలందించే ఆశ, అంగన్వాడి ,వివోఏలు, మధ్యాహ్నం భోజనము, తదితర స్కీమ్ వర్కర్ల అవసరాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం ఇరవై ఆరు వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతుంటే ప్రధాని నరేంద్ర మోడీ మాత్రం రోజుకు 178 రూపాయల వేతనం సరిపోతుందని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ధరలనియంత్రణ, ,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర, రైతు ఆత్మహత్యల నివారణకు బడ్జెట్ కేటాయించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ చట్టానికి గత బడ్జెట్ కన్నా నిధులు తగ్గించి గ్రామీణ ఉపాధి హామీకి తీరని నష్టం చేకూర్చిందన్నారు. కార్మిక కర్షక వ్యవసాయ కూలీలు బడ్జెట్ను వ్యతిరేకిస్తూ గ్రామస్థాయి నుంచి పోరాటాలు చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు,వ్యవసాయ కార్మిక సంఘాల అధ్యక్షులు దీప్లా నాయక్, జగన్ అధ్యక్షతన జరిగిన సెమినార్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ ఆయా సంఘాల నాయకులు రాజ్ కుమార్ ,చంద్రకాంత్, వీరాంజనేయులు, గోనెల ఆంజనేయులు, సాధన, మహాలక్ష్మి, భాగ్య ,భగవంతు, కేశవులు, సావిత్రి, పద్మ, సాయిల, విష్ణు పాల్గొన్నారు.



### పలు వివాహం వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలు హాజరై నూతన వధూవరులను గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అక్షంతలు వేసి ఆశీర్వదించడం జరిగింది. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ వైఎస్ లు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బజారి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఆనంద్ గౌడు , రఘువర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్, మోహన్ గౌడ్ , రాజాప్ప గౌడ్, రాముడు , నవీన్ రెడ్డి, హరిప్రసాద్ గౌడ్, ప్రవీణ్ , రంగస్వామి,కర్రెప్ప, వీరేష్ నాయక్, సురేష్ నాయక్ , నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### శుభాకాంక్షలు తెలిపిన జెడ్పి మాజీ చైర్ పర్సన్ సరిత



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం లోని పలు మండలలోని వివాహ వేడుకలో పాల్గొన్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత పాల్గొని అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వీరి వెంట మధుసూదన్ బాబు, పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, జోగులాంబ గద్వాల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్ తిరుమలేష్ , పటేల్ శ్రీనివాస్, అరగిద్ద బాలకృష్ణ, రామక్రిష్ణ పెదొడ్డి, జంపల్లి వెంకటప్ప ఓబులోనిపల్లి పరుష, మల్దకల్ యువజన కాంగ్రెస్ ఉపధ్యక్షుడు జగదీష్, పాల్వాయి అయ్యప్ప తదితరులు ఉన్నారు.

### వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** కొత్తకోటమండల కేంద్రంలోని బీపీఆర్ గార్డెన్స్‌లో ఆదివారం అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన మాజీ రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి కుమారుడు శ్రీనాథ్ రెడ్డి, మేఘనల వివాహ వేడుకలలో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. వివాహ వేడుకల్లో పాల్గొన్న వారిలో అడ్డాకుల మాజీ జడ్పీటీసీ సభ్యుడు రాజశేఖర్ రెడ్డి, ఇతర పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్ :** మండలంలోని కొర్రతాండ మాజీ సర్పంచ్ హన్యానాయక్ తమ్ముడు కీ"శే కొర్ర రాములు నాయక్ కూతురు హాసిని వివాహా వేడుకల్లో, వధువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి.మాజీ సర్పంచ్లు,ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

### పలు వివాహాలు.నూతన గృహ ప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గం ఆదివారం పలు వివాహాలకు నూతన గృహప్రవేశాలకు ఎమ్మెల్యే మెగా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.. మొదటగా కొత్తకోట పట్టణంలోని చిర్ల శేఖర్ కూతురు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుశిల నారాయణ గౌడ్ మనుమరాలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ నాయకులు ఎం డి రహీం సోదరుడు ఎండి సలీం నూతన గృహప్రవేశానికి హాజరై సలీం అభినందించారు. ఎమ్మెల్యేవెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

### వివాహనికి హాజరైన మాజీ వైస్ ఎంపీపీ పి.సుదర్శన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో జీవికుంట దౌలన్న కుమారుడిని వివాహం వేడుకలో మాజీ వైస్ ఎంపీపి పి.సుదర్శన్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు.

# వందర్ గుట్ట తండలో శ్రీ సంత్ సేవాలాల్ దేవాలయ నిర్మాణానికి కృషి

## - భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ రెడ్డి





**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** వందర్ గుట్ట తండలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి తనవంతు కృషి చేస్తానని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి హామీనిచ్చారు. నారాయణపేట జిల్లా నారాయణపేట మండలం వందర్ గుట్ట తండను భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి శనివారం సాయంత్రం సందర్శించి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గిరిజనులు సాంప్రదాయ పద్ధతిలో రాజ్ కుమార్ రెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవాలయం నిర్మాణానికి నోచుకోలేదని, సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి సహకరించాలని వందర్ గుట్ట తండకు చెందిన పెద్దలు తనను కలిసి విన్నవించారని తెలిపారు. తండ పెద్దల విజ్ఞప్తి మేరకు సందర్శించి దేవాలయ నిర్మాణానికి తనవంతు పాటుపడతానని హామీనిచ్చారు. సేవాలాల్ మహారాజ్ దేవాలయ నిర్మాణానికి కృషి చేస్తానని రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించడంతో తండ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు, యువతులు, యువకులు, గ్రామ పెద్దలు గిరిజన సాంప్రదాయ నృత్యాలు చేస్తూ రాజ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శాలువలతో రాజ్ కుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వందర్ గుట్ట తండకు చెందిన మాజీ ఎంపీటీసి లాలునాయక్, మాజీ ఉప సర్పంచ్ వచ్యానాయక్, బాలునాయక్, గణేష్ నాయక్, సురేష్ నాయక్, శ్రీను నాయక్, నర్సింహ, నీలారామ్, లక్ష్మి, వినోద్, ఫౌండేషన్ సభ్యులు గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రుద్రారెడ్డి, జె.నర్సింహనాయుడు, ఎం.సంతోష్, అశోక్, మేంగ్జీ నందుకుమార్, అధిక సంఖ్యలో గిరిజన మహిళలు, యువతులు, యువకులు, తండ పెద్దలు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలి

## : జిల్లా కలెక్టర్‌కు కాలనీవాసుల విజ్ఞప్తి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ కు కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో సురేంద్రబాబు అధ్యక్షతన కాలనీవాసుల ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, అప్పాయిపల్లి డబుల్ బెడ్రూం కాలనీ వాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి లబ్ధిదారులకు అప్పగించిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చా క కాలనీలో నెలకొన్న మౌలిక సదుపాయాలు కల్పించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో రోడ్లు, వీధిలైట్లు, మంచినీరు తదితర సమస్యలతో ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. జిల్లా కలెక్టర్ డబుల్ బెడ్రూం కాలనీలో నిజమేనా లబ్ధిదారులు నివాసం ఉండడం లేదని, అద్దెలకు ఇచ్చారని, డబుల్ బెడ్రూంలు అమ్ముకున్నారని, అటువంటి వారిపై విచారణ నిర్వహించి చర్యలు తీసుకోవాలని చెప్పడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలు వచ్చి నివాసం ఉంటారని, ఎటువంటి సౌకర్యాలు కల్పించని ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు తిరిగి ఎలా తీసుకుంటారని వారు ప్రశ్నించారు. చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో 11వ బ్లాక్ వరకే మిషన్ భగీరథ నీళ్లు వస్తాయని, మిగతా బ్లాక్ లకు నీటి సరఫరా లేదని, ఉన్న మూడు బోర్లలో నీరు తగ్గిందని, దీంతో ప్రజలు గొడవలు పడుతున్నారని వారన్నారు. సిసి రోడ్లు మంజూరైన ఇప్పటివరకు పని ప్రారంభించలేదని, చాలా సమస్యలు ఈ కాలనీలో ఉన్నాయని వారు గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ స్పందించి అప్పాయిపల్లి, పీర్లగుట్ట, పెద్దగూడెం, రాజపేట, చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మౌలిక వసతులు కల్పించి ప్రజలు డబుల్ బెడ్రూం ఇండ్లలో నివాసం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, వినోద్, తిరుపతయ్య, పెద్ద ఖాజా, సిద్దయ్య, సుధాకర్ రెడ్డి, మోహన్, మైను, శ్రీనివాసులు, సలీం, వెంకటేష్, రాధా, ఆబిద్, శ్రీనివాసులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య విద్యాసంస్థలకు గుర్తింపు రద్దు చేయాలి

## - పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** శ్రీ చైతన్య విద్యా సంస్థలలో విద్యార్థులు ఆత్మహత్యలకు కారణమవుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని నందిమల్ల గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలైన శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులను తీవ్రంగా వేధింపులకు గురి చేస్తున్న నేపథ్యంలో విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన చెందారు. విద్యార్థుల ప్రాణాలకు కారకులైన శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యంను తక్షణమే అరెస్టు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడిపిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను ప్రభుత్వం తక్షణమే ఆ సంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఆయన కోరారు. విద్యార్థి చనిపోయిన కుటుంబాలకు 50 లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ఆ కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ లో విద్యా రంగానికి 30% నిధులను కేటాయించాలని, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. డి టెన్షన్ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానం 2020 ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు దీవెన కుమార్, శివ, రాఘవేంద్ర, సాయికుమార్, అనిల్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## - మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాయితీ పథకాలలో భాగంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి  సహకారం తో మంజూరైనా స్ప్రింకర్ సెట్లను ఆరు మంది రైతులకు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు అందజేశారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ అద్వేయమన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లెల్ల దేవాలయ చైర్మన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు మహేందర్, కురువ సంఘం అధ్యక్షుడు చిక్కొండ బీరయ్య, సుల్తాన్ ,ఫిన్లోటెక్స్ కంపెనీ శ్రీధర్ రెడ్డి, భాస్కర్, మహేష్, బాలస్వామి, రామకృష్ణ రైతులు భగవంత్, గోపాల్ గౌడ్, సుజాతమ్మ తదితరులు ఉన్నారు.

# నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలి

## - వెటర్నరి డాక్టర్ నాగరాజు



**కల్వకుర్తి మేజర్ న్యూస్.** నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలని వెటర్నరీ డాక్టర్ నాగరాజు తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో విక్రయిస్తున్న మటన్ షాపులపై ఆదివారం వెటర్నరీ డాక్టర్ నాగరాజు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు మటన్ షాపులలో మాంసాన్ని పరిశీలించారు. రమేష్, నిరంజన్ లు గొర్రె మాంసాన్ని, గొర్రె పొట్టేలు మాంసమని చెప్పి విక్రయించడం డాక్టర్ నాగరాజు గమనించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరి శుభ్రమైన మాంసామని ముద్ర వేసిన తర్వాతే ప్రజలకు విక్రయించాలని సూచించారు, కబేళాల్లో  కోసిన మేకలు, గొర్రెల మాంసాన్ని మాత్రమే దుకాణాల్లో విక్రయించాలని తెలిపారు. మాంసం దుకాణాల్లో పరిశుభ్రత పాటించాలని, వ్యర్థాలను దూరంగా పారబోయాలని సూచించారు, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన రెండు మాంసం విక్రయించే షాపులకు నోటీసులు జారీ చేసినట్లు వెటర్నరీ డాక్టర్ నాగరాజు తెలిపారు, నాణ్యమైన మాంసాన్ని మాత్రమే విక్రయించాలని లేని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్‌కు ఘనమైన చరిత్ర

## - జిల్లా ఇన్చార్జీ వాజిద్ మహెక్



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ విభాగానికి ఘనమైన చరిత్ర ఉందని ఆ సంస్థ జిల్లా ఇన్చార్జీ వాజిద్ మహెక్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి అధ్వర్యంలో చివరి ఆదివారం సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. జిల్లా ఇన్చార్జి వాజిద్ మహెక్ మాట్లాడుతూ కాంగ్రెస్ వాటిలో సేవాదళ్ కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. పార్టీ కార్యక్రమాలతోపాటు సేవా కార్యక్రమాల్లో సేవాదళ్ విభాగం ముందుండి పనిచేస్తుందన్నారు. జిల్లా సేవాదళ్ అధ్యక్షులు రాజేశ్వర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ప్రతి వాడలో జెండా ఆవిష్కరణలు చేస్తామని అన్నారు. హర్ గావ్, హర్ గలి సేవాదళ్ నినాదంతో ముందుకెళుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, సేవాదళ్ నాయకులు సుభాష్ ఖత్రి, అలీ, లోక్ నాథ్, సంజీవరెడ్డి, జగదీష్, వెంకటలక్ష్మి, ఉమర్, హమీద్ మహెక్, వేణురెడ్డి, నవీన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ తిక్క వీరేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బండలాగుడు పోటీలను ప్రారంభించిన మధుసూదన్ రెడ్డి, యుగంధర్ రెడ్డి





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీ శ్రీ తిక్క వీరేశ్వర స్వామి మహోత్సవాలలో భాగంగా రెండవ రోజు బండలాగుడు పోటీల కార్యక్రమంలో న్యూ కేటగిరి విభాగం వృషభ రాజుల బండలాగు పోటీలను సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి ప్రారంభించగా, సేద్యపుటెద్దుల విభాగం పశు బల ప్రదర్శనను బహుమతుల దాత ఫర్టిలైజర్ దుకాణాల అసోసియేషన్ అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జాతర ఘనంగా జరుగుతున్నందున ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రతి రైతు సంతోషంగా ఉండాలి అంటే వృషభ రాజులను దేవుళ్ళ వలె చూసుకోవాలని అప్పుడే ప్రతి రైతు ఇంట సిరుల పంట ఉంటుందని అన్నారు. ఇందులో ధాన్యం రాశులయి ఉండాలి అంటే కొసింత వృషభ రాజుల పైన మమకారం ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా మొదటి బహుమతి 40016/- సంకపురం రాముడు , రెండవ బహుమతి 35016/- దొడ్డప్ప వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అల్లంపూర్, మూడవ బహుమతి 30 వేల 16 డాక్టర్ రజిని రామ్ కుమార్ డాక్టర్ రవి కుమార్ తోపాటు నాలుగో బహుమతి 15 వేల 16 పోతుల మధుసూదన్ రెడ్డి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సింగిల్ విండో చైర్మన్ల పూర్వ అధ్యక్షులు చైర్మన్ టిపిసిసి ఐజ, ఐదో బహుమతి పదివేల 16 డాక్టర్ పుష్పలత నర్సింగ్ హోమ్ వారు బహుమతుల దాతలుగా ఉన్నారు. బండలాగుడు పోటీలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి,సింగిల్ విండో అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,మాజీ గ్రంథాలయ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవన్న, బుడగ జంగాల జిల్లా అధ్యక్షుడు అశ్వ మారెప్ప.ఆలయ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం : 30 ఏళ్ల అపూర్వ కలయిక





**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్,** మండలంలోని వడ్డేమాన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 లో 10వ తరగతి చదువుకుని 30 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒక్క చోటికి చేరి ఆనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆదివారం పూర్వ విద్యార్థులు చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో పూర్వ విద్యార్థులందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ప్రస్తుతం వారి వారి పనులను ఒకరినొకరు తెలుసుకొని సంతోషంగా గడిపారు.ఆనాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన మహమ్మద్ యూసుఫ్, బెల్లం సాయిలు గురువులను పూలమాలతో పాటు మెమొంటోలు అందజేసి ఘనంగా సన్మానించుకుని వారి ఆశీస్సులు పొంది సన్మానం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులను గుర్తించుకొని ఘనంగా సత్కరించడం అభినందనీయమన్నారు విద్యార్థులు ఎక్కడ ఉన్నా ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఆనాడు చదువుకున్న స్నేహితులందరం ఎక్కడ ఉన్నా మనతో పాటు చదువుకున్న స్నేహితులు ఆపద సమయంలో చేయూతను అందించేందుకు ముందుకు రావాలని పూర్వ విద్యార్థులు చర్చించుకున్నారు.తమతో పాటు చదువుకున్న స్నేహితుడు ఖదీర్ కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా స్నేహితులందరూ కలిసి రూ, 50 వేలు ఆర్థిక సాయం అందజేశారు.30 సంవత్సరాల క్రితం నాతోపాటు పదవ తరగతి చదువుకున్న స్నేహితులను కలుసుకునేందుకు లండన్ నుంచి సుకుమార్ తరలివచ్చి స్నేహితులందరితో కలిసిమెలిసి సంతోషంగా గడిపారు.ఆనాడు పదవ తరగతి వరకు చదువుకున్న మిత్రులందరికీ ఒక చోటికి చేరడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని సుకుమార్ తెలిపారు.పూర్వ విద్యార్థులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతోషంగా గడిపారు.పాఠశాల జిహెచ్ఎం నరేందర్ ను పూర్వ విద్యార్థులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాల డబ్బులను పెంచాలి

## - నేడు వనపర్తి జిల్లా టియుసిఐ మూడవ మహాసభ  - టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సి. రాజు



**అమరచింత, మేజర్ న్యూస్:** భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాల డబ్బులను పెంచి ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ సంఘం (టి యు సి ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శి సి. రాజు డిమాండ్ చేశారు. ఆదివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ పథకాలు ఏ మాత్రం అందడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. దేశంలో కార్మిక సంక్షేమం కోసం బోర్డును ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తే అప్పట్లో 1996లో కేంద్ర ప్రభుత్వం దేశంలో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా కార్మిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మికులు పోరాటం చేసి2009లో తెలంగాణ రాష్ట్రంలో భవన, ఇతర నిర్మాణరంగా కార్మిక బోర్డు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు బెనిఫిట్స్ చాలా తక్కువగా ఉన్నావని రాజు ఆందోళన చెందారు. కార్మిక సంక్షేమ బోర్డులో వేలకోట్లు రూపాయల నిధులు మూలుగుతున్నా ప్రభుత్వం ఆ నిధులను ఇతర పనులకు వినియోగించుకుంటున్నారని తెలిపారు. కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను కార్మికులకే ఉపయోగపడేటట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా మ్యారేజ్, ప్రసూతి, మరణం క్లెయిమ్స్ రాష్ట్రంలో వేల సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నావని ఆయన తెలిపారు. తక్షణమే దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ డబ్బులు మంజూరు అయ్యేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వనపర్తి జిల్లా కేంద్రంలో కార్మిక సంక్షేమ శాఖ బోర్డులు ఏఎల్ఓ, ఏ సి ఎల్, డీసీఎల్ లేకపోవడం ద్వారా కార్మికులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నావని తెలిపారు. వెంటనే వనపర్తి లో అధికారులను నియమించాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలో నేడు టి యు సి ఐ జిల్లా మూడవ మహా సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవన నిర్మాణ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# యునానీ వైద్యం కాదు... దోచుకునే వైద్యం

- జల్ పల్లిలో యునానీ, ఆయుర్వేదిక్ ఆసుపత్రి సీజ్
- పూర్వీకుల నుంచి వచ్చిన వైద్యమని లక్షల్లో సంపాదన
- గడువు, తయారీ తేదీలు లేకుండా మందులు విక్రయం
- ఆసుపత్రిని సీజ్ చేసిన ఆయుష్ విభాగం అధికారులు




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): జల్ పల్లిలో యునాని వైద్యం పేరుతో ప్రజలను మోసం చేస్తూ లక్షలు సంపాదిస్తున్న అతావుల్లా ఆయుర్వేదిక్ యునాని ప్రైవేట్ లిమిటెడ్ ఆసుపత్రిని ఆయుష్ అధికారులు శనివారం సీజ్ చేశారు. గుండె, క్యాన్సర్, కిడ్నీ, లంగ్స్ వంటి ప్రాణాంతక వ్యాధులను యునాని వైద్యంతో నయం చేస్తామంటూ, తమ వంశ పరంపరంగా వస్తున్న కులవృత్తి అని మాయమాటలతో ప్రజలను నమ్మిస్తూ, నిబంధనలకు విరుద్ధంగా జల్ పల్లిలో అతాఉల్లా ఆయుర్వేదిక్ యునాని ప్రైవేట్ లిమిటెడ్ ను ఏర్పాటు చేసుకొని, లక్షల్లో సంపాదన కొనసాగిస్తున్నారు. ఆయుష్ వెలుగులోకి వచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 12వ తేదీన నోటీసులు ఇచ్చిన స్పందించకపోవడంతో, ఆసుపత్రిని సీజ్ చేసినట్లు ఆయుర్వేదిక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ పృథ్వీరాజ్, యునాని డ్రగ్ ఇన్స్పెక్టర్ డాక్టర్ అనుదీప్ తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్ పల్లి మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాలుగా అతావుల్లా యునాని ఆయుర్వేదిక్ వైద్యం పేరుతో సంస్థను ఏర్పాటు చేసుకొని ప్రజలను మోసం చేస్తూ, క్యాన్సర్ కిడ్నీ ఉండే లంగ్స్ వంటి వ్యాధులను నయం చేస్తామంటూ ప్రజలకు మాయ మాటలు చెబుతూ జల్ పల్లిలో యునాని ఆయుర్వేదిక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరుతో పెద్ద గోదాము ఏర్పాటు చేసుకొని, అందులో చికిత్సను అందిస్తున్నారు. ఆస్పత్రికి ఎలాంటి లైసెన్స్, మందుల తయారీ గడువు తేదీలు లేకుండా పేషంట్ల రోగాలను ఆసరాగా చేసుకొని రోజుకు 200 మందికి పైగా చికిత్స అందిస్తూ, ఒక్కొక్కరి నుంచి 3వేల నుంచి 4వేల వరకు వసూలు చేస్తూ, నెలకు లక్షల్లో సంపాదిస్తున్నారు. దీంతో జల్ ల్లిలోని అతావుల్లా ఆయు ర్వేదిక్, యునాని ప్రైవేట్ లిమిటెడ్ ఆసుపత్రి పేరుతో ఆయుష్ విభాగానికి ఫిర్యాదులు అందాయి. లక్ష్మీదేవి స్థాయి డైరెక్టర్ ఆయుర్వేదిక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ పృథ్వి రాజ్, యునానీ డ్రగ్ ఇన్స్పెక్టర్ అనుదీప్ బృందం ఈ నెల 12వ తేదీన ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు.ఎలాంటి లైసెన్స్ లేకుండా మాత్రలపై తయారీ గడువు తేదీ లేకుండా విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే ఆస్పత్రి యజమాన్యానికి నోటీసులు అందించారు.



ఈనెల 21వ ఏది వరకు కూడా ఆస్పత్రి యాజమాన్యం ఆయుష్ విభాగం అధికారుల నోటీసులకు స్పందించకపోవడంతో శనివారం దాడులు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న యునాని ఆయుర్వేదిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆసుపత్రిని సీజ్ చేశారు. ఇలాంటి ఆసుపత్రిలు నమ్మి ప్రజలు మోసపోయి, తమ డబ్బులను వృధా చేసుకోవద్దని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు.




# నియోజక వర్గంలోని రోడ్డు బాగు చేస్తాం...

- పదేళ్ల నిరీక్షణకు మోక్ష్యం
- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- రూ. 49 కోట్లతో తాండూరు – హైద్రాబాద్ రోడ్డు పనులు ప్రారంభం చేసిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి



పెద్దేముల్ మండలంలో తాండూరు– హైద్రాబాద్ రోడ్డు పనులను ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 22): తాండూరు నియోజక వర్గంలోని ప్రతి రోడ్డును బాగుచేస్తానని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. అదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో తాండూరు– హైద్రాబాద్ ప్రధాన రహదారి పనులను ఆయన ప్రారంభం చేశారు. తాండూరు – వికారాబాద్ రోడ్డును అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం రూ.49.78 కోట్ల రుపాయలను మంజురు చేయడం జరిగిందన్నారు.టెండర్లు పూర్తి కావడంతో ఎమ్మెల్యే పనులను ప్రారంభం చేశారు.అదివారం మన్‌సాన్‌పల్లి సమీపంలో యంత్రాలకు పూజలు చేసి రోడ్డు పనులు ప్రారంభం చేశారు. పనులు త్వరల్లో పూర్తి చేయాలని సంబందింత కాంట్రాక్టర్‌లను ఆదేశించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో తాండూరు నియోజక వర్గంలో రోడ్లు అన్ని పూర్తి చేయడం జరుగుతుందన్నారు. రోడ్ల పనులు ఎక్కడ ఆపకుండా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కలు సూచించారు. మారు మూల గ్రామాల ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగటుతుందన్నారు.ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్


రోడ్డు మ్యాఫ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి.

చైర్మన్ రవి గౌడ్, కోటపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఆంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, జిల్లా యువ నాయకుడు మైపాల్‌రెడ్డి, తాండూరు వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ జితేందర్‌రెడ్డి, నాయకులు మల్లెశం, కోమ్ము గోపాల్‌రెడ్డి, రవి శంకర్, దివై. నర్సిములు , ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు,మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, రాధాక్రిష్ణరెడ్డితో పాటు తదితరులు పాల్గోన్నారు.


జేసీబీ ఎక్కి రోడ్డు పనులు ప్రారంభం చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి




మహాశివరాత్రి పురస్కరించుకుని కీసర గుట్ట రెడ్డి భవనము వద్ద 24,25,26,27.రోజులలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని కీసర మండల రెడ్డి సంఘం సభ్యులు తెలిపారు. నాలుగు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో రెడ్డి భవన నిర్మాన దాతలందరూ భాగస్వాములై విజయవంతం చేయగలరని కోరుతున్నారు..... కీసర, మేజర్ న్యూస్:

## విద్యార్థులు శక్తివంతులుగా
# ఎదిగే విధంగా ప్రోత్సహించాలి

- ఆడపిల్లలకు కరాటేతోనే భద్రత
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


కుంగ్‌ఫులో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

కొందుర్గు, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 23 ): విద్యార్థులు శక్తి వంతులుగా ఎదిగే విధంగా ప్రోత్సహించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. కొందుర్గు గ్రామానికి చెందిన నహీద రాష్ట్రస్థాయి కేలోఇండియా విభాగంలో 19వ తేదిన అదిలాబాద్ జిల్లాలలో నిర్వహించిన కుంగ్‌ఫు పోటీలలోస్టేట్ గోల్డ్ మెడల్ సాధించినందుకు ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... ఎప్పుడైన ఆపద ఎదరైనప్పుడు దైర్యంతో అడుగు ముందుకేసి పోరాడేశక్తి పెంచికోవాలని పేర్కోన్నారు. కరాటే వల్ల విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంపోందుతుందని అన్నారు. వ్యాయమ విద్య నేర్చుకోవడం పట్ల సమాజంలో వారి స్థాయిని పెంచుకుని మానవ విలువలు తెలిసేవిధంగా దోహదపడతాయి. కరాటే ద్వారా విద్యార్థులకు మానసిక, బౌతిక ఉత్సహం పెంపొందుతాయని అన్నారు. మహిళలకు ఆత్మరక్షణ కోసం కుంగ్‌ఫ ఎంతో అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## గురుకుల పాఠశాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతం

- మహేశ్వరం గురుకుల పాఠశాలలో

**565 విద్యార్థులకు, 552 విద్యార్థులు హాజరు**



పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులు, తల్లిదండ్రులు

కందుకూరు, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): తెలంగాణ గురుకుల పాఠశాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. 2025–26 విద్యా సంవత్సరంలో ప్రవేశం కోసం ఆదివారం నిర్వహించిన సాంఘీక/ గిరిజన/ బీసీ సంక్షేమ గురుకులాల్లో ఐదో తరగతి రెగ్యులర్ తో పాటు,6,7,8,9 తరగతుల్లో బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం పరీక్ష నిర్వహించారు. కందుకూరు మండలంలోని మహేశ్వరం గురుకుల పాఠశాల కేంద్రంలో పరీక్షలు నిర్వహించగా 565 మంది విద్యార్థులకు గాను 552 విద్యార్థులు హాజరయ్యారు.

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

- రూ. కోటి 5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం
- మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య


కోటపల్లి మండల కేంద్రంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన నాయకులు.

కోటపల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): గ్రామాల ను అభివృద్ధి పరచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డ కింది అంజయ్య అన్నారు. కోటపల్లి మండల కేంద్రంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 40 లక్షలు, ఎస్సీ సబ్ ప్లాన్ కింద 65 లక్షల నిధులతో ఆదివారం శివాలయం వద్ద నుండి సిసి రోడ్డు నిర్మాణ పనులకు కోటపల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయలక్ష్మితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.,. మారుమూల గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జ్ఞానేశ్వర్, శివానంద, మాజీ ఉపసర్పంచ్ రియాజ్, సీనియర్ నాయకులు చిత్ర శేఖర్, యువ నాయకులు దినేష్, వార్డు సభ్యులు చాకలి రమేష్, పెద్దెల్లి నర్సింలు, బండి నరసింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఉన్నారు.

# పెద్దేముల్ పీహెచ్‌సీలో వసతులు కల్పించరూ...?

- శిథిలావస్థలో వైద్య సిబ్బంది క్వాటర్స్
- అత్యవసర సమయంలో అందని వైద్యం
- 24గంటల ఆసుపత్రి ఎనిమిది గంటలకు కుదింపు
- ఆరు నెలలైన పూర్తికాని సబ్‌సెంటర్ పనులు



:పెద్దేముల్‌లో శిథిలావస్థకు కులిపోయిన వైద్య సిబ్బంది కాటర్స్.

పెద్దేముల్, మేజర్‌న్యూస్( ఫిబ్రవరి 23): ప్రభుత్వ ఆసుపత్రుల్లో వసతుల లేమితో వైద్య సిబ్బంది రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గతంలో పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు డాక్టర్‌లు, వారికి క్వాటర్స్, 24గంటల వైద్యంతో పాటు ఇతర అన్ని వసతులు అందుబాటుల్లో ఉండేవి. ప్రస్తుతం వైద్య సిబ్బందితో పాటు, సిబ్బంది క్వాటర్ కూలి పోవడంతో వైద్య సిబ్బంది ఉండేందుకు పట్టణాల బాట పట్టారు.దీంతో అత్యవసర సమయంలో వైద్యులు అందుబాటుల్లో లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసిన సరిస్థితి.పెద్దేముల్ మండలంలో 30 రెవెన్యూ గ్రామాలు, 37 గ్రామ పంచాయతీలు, సుమారు 44వేల పైగా జనాభా ఉంది.ఇక్కడి ప్రజలకు పెద్దేముల్ పీహెచ్‌సీనే పెద్ద దవఖానా.అయితే కొంత మంది వసతుల లేమిని దృష్టిలో ఉంచుకోని వైద్యం కోసం తాండూరు, వికారాబాద్ జిల్లా ఆసుపత్రులకు వెళుతున్నారు.అలాగే పెద్దేముల్ మండలం కర్ణాటక రాష్ట్రం సరిహద్దులో ఉండటంతో కొంత మంది కర్ణాటక రాష్ట్ర గిరిజనులు కుంచారం, షాదీపూర్‌ప్రాంతాలకు వెళ్లి వైద్యం చేయించుకుంటున్నారు.గతంలో 24గంటల వైద్యం, వారంలో రెండు సార్లు కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు, పెద్దేముల్, బంట్వారం, కోటపల్లి, ధారూర్‌మండలంతో పాటు ఇతర గ్రామాల ప్రజలు కుటుంబ నియంత్రణకు అధికంగా వచ్చేదని, ఇద్దరు డాక్టర్‌లు, పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేది. ప్రస్తుతం 24గంటల వైద్య సేవలను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఉయదం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు కుదించడంతో వైద్యులు - సిబ్బంది ఎప్పుడు వస్తారో... ఎప్పుడు పోతారో ... తెలియని పరిస్థితి ఉందని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు. గత 10 రోజుల



మూత బడిన కుటుంబ నియంత్రణ కేంద్రం.

క్రితం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అంబులెన్స్ ప్రారంభోత్సవం సమయంలో వచ్చిన స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డికి ఈ విషయాన్ని పలు గ్రామాల ప్రజలు తెలుపడంతో 24గంటల వైద్య సేవలు అందేల కృషి చేస్తానని హమి ఇచ్చారు.అంతేగాకుండా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వారికి వైద్యం సక్రమంగా ఉందేల చుడాలని వైద్యులకు సూచించారు. ప్రస్తుతం పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకు మాత్రమే తప్ప అత్యవసర సమయంలో వైద్యం అందటం లేదని అడ్కిచెర్ల, నాగులపల్లి, రుద్రారం, తట్టెపల్లి, పాషాపూర్, మన్‌సాన్‌పల్లితో పాటు పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.

**★ పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలి...**

పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గటంల వైద్యంతో పాటు పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలి. వైద్యులకు, సిబ్బందికి నిర్మించిన క్వాటర్స్‌లు పూర్తిగ శితిలావస్థకు చేరుకోవడంతో వాటి స్థానంలో కొత్త క్వాటర్స్‌లను ఏర్పాటు చేయాలి. పాడు బడిన కుటుంబ నియంత్రణ స్థానంలో మళ్లీ కుటుంబ నియంత్రణ జరిగేల చర్యలు తీసుకోవాలి. మండల కేంద్రంలో సబ్ సెంటర్ పనులు త్వరలో పూర్తి అయ్యేల అధికారులు చర్యలు తీసుకోవాలి.అప్పుడే మారు మూల గ్రామాల ప్రజలకు ప్రభుత్వం వైద్యం అందుతుంది.రాత్రి సమయంలో అత్యవరం ఉంటే ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించవలసి వస్తుందని పలు గ్రామాల ప్రజలు అట్టున్నారు. ఇప్పటికైన అ ధి కా ర ు లు, పాలకులు చర్యలు తీసుకోని పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు.



పాడు బడిన సిబ్బంది క్వాటర్స్.

**ఆసుపత్రికి అప్‌గ్రేడ్ చేయాలి**

**: శ్రీనివాస్‌రెడ్డి, నాగులపల్లి**



పెద్దేముల్ ప్రాథమిక ఆరగో కేంద్రంలో అన్ని వసతులు కల్పించాలి .ఆరు పడగల నుండి 30 పడగల ఆసుపత్రిక అప్‌గ్రేడ్ చేయాలి.24 గంటల పాటు వైద్య సేవలు, పూర్తి స్థాయిలో సిబ్బంది ఉండేల చర్యలు తీసుకోవాలి. గతంలో కుటుంబ నియంత్రణ చేయడంతో మెదటి స్థానంలో పెద్దేముల్ మండలం నిలచింది. మళ్లీ ఆలా పీహెచ్‌సీలో అన్ని వసతులు కల్పించేల చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం ఉన్న థియోటర్ కూడ మూత పడింది.

**సబ్ సెంటర్ పూర్తి అయ్యేలా చుడాలి**

**: శ్రీను - దుగ్గాపూర్**




పేరుకు మాత్రమే పెద్దేముల్ మండల కేంద్రం. కనీసం సబ్ సెంటర్ కూడ లేదు. పంచాయతి భవనంలో సబ్ సెంటర్ కొనసాగుతుంది. ప్రభుత్వం మంజురు చేసిన సుమారు ఏడాది అవుతున్న నేటికి పనులు పూర్తి కాదు. ప్రస్తుతం పనులు పూర్తి కాక ఆర్ధాంతరంగా పనులు నిలచిపోయాయి. ఈ విషయాన్ని ఎవరికి అడగిన త్వరలో పనులు అవుతాయని చెప్పడం తప్ప వాటి గురించి ఎవరు పట్టించుకోరు. వెంటనే పూర్తి చేయాలి.

# అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే కఠిన చర్యలు....

- టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్
- ఎర్ర మట్టి అక్రమ రవాణా పైన జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 23): అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ ఎం.ప్రశాంత్ వర్ధన్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు నమ్మదగిన సమాచారం మేరకు మోమిన్ పేట్ మరియు నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్స్ పరిధిలలో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు, మూడు టిప్పర్ లారీలు మరియు ఎర్రమట్టిని త్రావ్వుతున్న రెండు జేసీబీ లను సిజ్ చేసి ఆయా పోలీస్ స్టేషన్స్ లలో కేసులు నమోదు చేశామని ఆయన తెలిపారు.మోమిన్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దేవరంపల్లి గ్రామ శివారులో అక్రమంగా ఎర్ర మట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి ఎర్ర మట్టి తరలిస్తున్నా మూడు ట్రాక్టర్ లు,ఒక జేసీబీని సిజ్ చేసి మోమిన్‌పేట్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన పేర్కోన్నారు.నవాబ్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్కతల గ్రామ శివారులో అక్రమంగా ఎర్రమట్టి తరలిస్తున్నారు అనే సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు చేసి మూడు ఎర్రమట్టి తరలిస్తున్నా టిప్పర్ లారీలను, ఒక జేసీబీ ని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.




# అంగరంగ వైభవంగా శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం

- హాజరైన టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్ యాదవ్



శామిర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): తూము కుంట మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. భక్తుల కోలాహలంతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.ఈ మహోత్సవంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ ప్రత్యేకంగా హాజరై స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మల పల్లి నరసింహ యాదవ్, ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎద్దు నాగేశ్ యాదవ్, బి. చంద్రశేఖర్ యాదవ్, సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్, మూడు చింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్ రెడ్డి, తుంకి రమేష్, యాదవ సంఘాల నాయకులు, భక్తులు పాల్గొన్నారు.స్వామివారి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీ భక్తులకు ప్రత్యేక సేవలు అందించింది.

# భక్తి మార్గమే సన్మార్గం వైపు నడిపిస్తుంది

- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



శామిర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): భక్తి మార్గము మానవుని సన్మార్గం వైపు నడిపించడం లో కీలకపాత్ర పోషిస్తుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలో ని శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి యుత వాతావరణంలో ఎలాంటి సమస్యకైనా పరిష్కారం జరుగుతుందని, మల్లన్న దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ కారంగుల రాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ బి చంద్రశేఖర్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు రాజు యాదవ్, నర్సింగ్ గౌడ్, సురేష్ నాయకులు భరత్ సింగ్, పన్నాల వీరారెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, బండి నవీన్ గౌడ్ యాదవ సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి..

- పొలం పనిలో విషాదం



మృతుడి ఫైల్ (ఫొటో).

శామిర్‌పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23): వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన రైతు విషాదాంతం! పొలంలో మందు చల్లుతున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి ప్రాణాలు కోల్పోయిన ఘటన షామిర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం, మూడు చింతలపల్లి మండలం అనంతారం గ్రామానికి చెందిన బుద్ధి వెంకటేష్ (40) తన కుమారుడు సృజన్‌తో కలిసి పొలానికి వెళ్లాడు. పని చేస్తున్న సమయంలో అల్యూమినియం గంప పైన ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో ఒక్కసారిగా షాక్ కొట్టి కిందపడిపోయాడు.వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించినప్పటికీ, అప్పటికే ఆయన మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇలాంటి ప్రమాదాల నుంచి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# చెత్తతో నిండిన కొండారెడ్డి పల్లి చెరువు !

## - చెరువుల్లో మినీ బోట్లు ఏర్పాటు చేయాలి - పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి
## - మినీ ట్యాంక్ బండ్ గా గుర్తించాలని స్థానికుల డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రానికి అత్యంత సమీపంలో ఉన్న కొండ రెడ్డి పల్లి చెరువు చెత్తతో నిండి పోతుంది. గత ప్రభుత్వంలో కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎంతో ఆహ్లాదకరంగా తీర్చి దిద్ది మిని ట్యాంక్ బండ్ ల రూపురేఖలు మార్చాలని చూసే తరుణంలో ప్రభుత్వం మార్పు చేసుకోడం నేడు మళ్ళీ ఎద స్థితికి చేరుకుంటుంది. ఇది ఇలాగే కొనసాగితే చెరువు మొత్తం దుర్గంధం గా మారి కలుషితం ఏర్పడి అందులో ఉన్న చేపలకు ప్రమాదాల గురయ్యే అవకాశం ఉందని పర్యాటకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా సాయంత్రం వేళ చెరువు సమీపంలో వాకింగ్ చేసే వాళ్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ప్రస్తుతానికి ఎలాంటి దుర్గంధం లేకుండా ఉన్నటువంటి చెరువును ఇంకొంత మార్పులు చేర్పులు చేపట్టి అభివృద్ధి చేయాలని కోరుకుంటున్నారు. కేవలం వినాయక నిమర్జనం కోసం చెరువును ఉపయోగపడే విధంగా చూడకుండా ఏడాది మొత్తం పర్యాటకుల ఆకర్షించే విధంగా అభివృద్ధి చేయాలని అలాగే రాబోవు ఎండాకాలంలో మినీ బోట్ల సౌకర్యం ఏర్పాటు చేసినట్లయితే సుదూర ప్రాంతాల నుంచి కూడా చెరువు అందాలను వీక్షించడానికి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ఎంతో మందికి ఉపాధి కూడా లభించే అవకాశం ఉంటుందని ప్రభుత్వ అధికారులు వీలైనంత త్వరగా ఇట్టి విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు

# నేడు కోస్గిలో శివపార్వతుల కల్యాణ మహోత్సవం



**కోస్గి మేజర్ న్యూస్:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు రుద్రాక్షల అమరలింగా స్వామి ఆదివారం తెలిపారు. పట్టణంలోని మున్నూర్ వీధిలో వెలసిన తిమ్మన బావి శివంజనేయ ఆలయ ప్రాంగణంలో సోమవారం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కొనసాగుతుంది.ప్రతి ఏడాది మహా శివరాత్రి పర్వదినాన్ని ముందు రోజు కల్యాణ మహోత్సవంలో దంపతులచే కల్యాణ కార్యక్రమాన్ని అర్చకుల ఆధ్వర్యంలో నిర్వహించేందుకు ఏర్పాటు పూర్తి చేసినట్లు తెలిపారు.ఉదయం వీరభద్ర స్వామి దేవాలయం నుండి శివపార్వతుల విగ్రహాల ఊరేగింపు, గణపతి గౌరీ పూజ,పుణ్యాహ వాచనం,ఉత్సవ విగ్రహాలను అభిషేకం,అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు వుంటాయని అన్నారు. కావున మండల పరిధిలోని శివస్వాములు, ప్రజలు,మహిళలు కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోస్గి గ్రామ పెద్దలు, మున్నూరు కాపు యువజన సంఘం సభ్యులు కోరుతున్నారు.

## చారకొండ యువకుడి ఆధ్యాత్మిక బైక్ యాత్ర - 3176 కిలో మీటర్ల బైకుపై కుంభమేళా యాత్ర విజయవంతం



**చారకొండ, మేజర్‌న్యూస్ :** నాగర్‌కర్నూల్ జిల్లా చారకొండ మండలానికి చెందిన పగడాల జగదీష్, పగడాల నందం 3,176 కిలోమీటర్ల బైక్ యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. పగడాల జగదీష్, నందం స్వగ్రామం నుంచి బయల్దేరి ప్రయాగ్రాజ్, అయోధ్య, కాశీ వంటి పవిత్ర క్షేత్రాలను దర్శించుకుని తిరిగి చారకొండ గ్రామానికి చేరుకున్నారు. వారు మాట్లాడుతూ మేము కుంభమేళకు బైకుపై ప్రయాణించి కుంభమేళలో పాల్గొని విజయవంతంగా తిరిగి వచ్చినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ యాత్రలో ఆయన అనేక ఆధ్యాత్మిక అనుభవాలు పొందారు. మార్గమధ్యంలో జరిగిన సవాళ్లను అధిగమించి, ఎంతో పట్టుదలతో గమ్యాన్ని చేరుకున్నారు. ఈ ఆధ్యాత్మిక ప్రయాణం ద్వారా భక్తి మార్గంలో ఉన్న యువతకు స్ఫూర్తిగా నిలవాలని పగడాల జగదీష్, నందం ఆకాంక్షించారు. గ్రామస్తులు, కుటుంబసభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. బైక్ ద్వారా ఇంతదూరం ప్రయాణించి పవిత్ర క్షేత్రాలను సందర్శించడం ఒక గొప్ప కార్యమని, ఈ యాత్ర ద్వారా గ్రామానికి గర్వకారణంగా నిలిచారని పలువురు ప్రశంసిస్తున్నారు.

## గురుకుల ప్రవేశ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్



**పాలమూరు మేజర్ న్యూస్:** ఐదవ తరగతి ప్రవేశాలకు గాను ఆదివారం జరిగిన టిజిసెట్ (గురుకుల ప్రవేశ పరీక్ష) కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కేంద్రంలోని మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రన్ని ఆయన సందర్శించి పరీక్ష నిర్వహణ తీరును, విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. అదనపు కలెక్టర్‌తో పాటు ఏఎంఓ దుంకుడు శ్రీనివాస్, చీఫ్ సూపరిటెండెంట్ బాసిత్, డిపార్ట్మెంటల్ అధికారులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కొత్తకోట, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మరికల్, ధన్వాడ, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పానగల్, ఖిల్లాఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757

## శివరాత్రి సందర్భంగా భక్తులకు ఆర్టీసీ గిఫ్ట్

**అచ్చంపేట మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి సందర్భంగా నేడు 24 నుండి ఈనెల 28 వరకు అచ్చంపేట ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ డిఎం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు స్పెషల్ బస్సుల్లో ఓ వైపు మహిళలకు ఫ్రీ మరోవైపు పురుషులకు టికెట్ రేట్ 50% పెంపు ఆర్టీసీ ప్రకటించడంతో పురుషులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం, వేములవాడ, ఏడుపాయల, కీసరగుట్ట, వేలాల, కాళేశ్వరం, కొమరవెల్లి, అలంపూర్, రామప్పకు నడవనున్న స్పెషల్ బస్సులు నడపనున్నట్లు అధికారులు తెలిపారు.

## టీజీసెట్-2025 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు



**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలో టీజీసెట్-2025 గురుకుల ప్రవేశ పరీక్షల సందర్భంగా ఎర్రవల్లి లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల %ఢ% జూనియర్ కళాశాల (బాలురు) మరియు ఇటిక్యాల లోని తెలంగాణ రాష్ట్ర గురుకుల పాఠశాల %ఢ% జూనియర్ కళాశాల (సీ.ఈ బాలురు) పరీక్షా కేంద్రాలను ఆదివారం జిల్లా అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు.పరీక్షా నిర్వహణ తీరును సమీక్షిస్తూ,కేంద్రాల్లో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, మార్గదర్శకాలను అనుసరించి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవ సామాజిక బాధ్యత : అడ్డాకుల మాజీ జడ్పీటీసీ



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడంను డాక్టర్లు ఒక సామాజిక బాధ్యతగా భావిస్తే ప్రజల్లో గౌరవం గుర్తింపు పెరుగుతుందని అడ్డాకుల మాజీ జడ్పీటీసీ రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం అడ్డాకుల మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ ఎల్లా గౌడ్ కుమారుడు డాక్టర్ జి వి కె ఆర్ న్యూరో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మహబూబ్ నగర్ డాక్టర్ జి వి కె ఆర్ గౌడ్ ఆధ్వర్యంలో అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం ను పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్లను, వైద్య సిబ్బందిని అభినందించి నిర్వాహకులతో కలిసి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చంద్రమోహన్ రెడ్డి, ఖాజాగోరి, బొడ్డు రమేష్, విష్ణువర్ధన్ రెడ్డి, మహేష్ యాదవ్, డి. శ్రీనివాస్ యాదవ్, కాటం శ్రీనివాస్ గౌడ్ శ్రీనివాసులు, జహంగీర్ గోరీ బాబు, కృష్ణయ్య యాదవ్ లు పాల్గొన్నారు

## మార్కెట్‌కు"11,136బస్తాల"వేరుశనగ

**నవాబుపేట్ మేజర్ న్యూస్** మండల కేంద్రంలో గల బాలాజీ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వేరుశనగ భారీగా వచ్చింది.ఆదివారం ఒక్కరోజే" 11,136బస్తాల" వేరుశనగను మార్కెట్ యార్డ్ కు రైతులు తీసుకురావడం జరిగింది,క్వింటాల్ ధాన్యానికి గరిష్టంగా రూ.6769ధర పలకగా,క్వింటాల్ ధాన్యానికి కనిష్టంగా రూ.5020 ధర పలికినట్లు,చింతపండు 22బస్తాలు వచ్చాయని,చింతపండు క్వింటాల్ కు గరిష్టంగా రూ.10,001ధర పలకగా,క్వింటాల్ కు కనిష్టంగా రూ.7880ధర పలికినట్లు,మార్కెట్ యార్డ్ కార్యదర్శి రమేష్ కుమార్ తెలిపారు.